# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 12, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


## కోదాడకు 10 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మంజూరు

### మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు మరొక గొప్ప వరాన్ని ప్రకటించారు. 10 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంట ర్లు మంజూరు చేయించారు. ఈ మేరకు బుధవారం జీవో నెంబర్ 731 తో సంబంధిత రాష్ట్ర కమిషనర్ జీవోను విడుదల చేశారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలకు మంచి శిక్షణ లభిస్తుందని తెలిపారు.

# వచ్చే మార్చి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్ట్ ఆలస్యం

### వైటిపిఎస్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క





దామరచర్ల, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం అనుకున్న సమయంలో పూర్తి కాలేదని దాంతో ఆర్థిక భారం పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-2 అయిల్ సింక్రనై జేషన్ పనులను మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం టిజి జెన్కో, బిహెచ్ఈఎల్ అధికారుల తో ప్లాంట్ పురోగతి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడిన భట్టి ఇది రాష్ట్ర ప్రజల సంపద, రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంచడానికి విద్యుత్ అవసరాలు తీర్చడానికి ఓ ఉన్నత కార్యక్రమం అన్నారు. భూనిర్వాసితులు గొప్ప త్యాగధనులని భూసేకరణ పరిహారం చెల్లించడంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. భూనిర్వాసితుల విషయంలో అందరి ఆలోచనలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. వైటిపిఎస్ పనుల్లో వేగం పెంచి సింక్రనైజేషన్ పనులు ప్రారంభించిన అధికారులు, సిబ్బంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అభినందనలు తెలిపారు. వైటిపిఎస్ పనులకు 2015లోనే పునాది పడితే అదే ఏడాది అక్టోబర్‌లో పనులు మొదలయ్యాయ న్నారు. 2020 అక్టోబర్‌లో రెండు యూనిట్లు, 2021 నాటి కి మిగిలిన మూడు యూనిట్లు పూర్తి చేయాలని గత ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ అనుకున్న సమ యానికి అందించకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందన్నారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి పవర్ ప్రాజెక్ట్ అనుమతులు నిరాకరించబడ్డాయన్నారు. గతంలో 50% విదేశీ బొగ్గు, మరో 50% స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ఎన్జీటికి చెప్పారు. కాలక్రమంలో నాటి ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవడంతో కోర్టుకు వెళ్లారు. ఫలితంగా అనుమతులు సస్పెండ్ అయ్యాయి. ఇందిరమ్మ రాజ్యం రాగానే ఎన్జీటికి కావలసని పబ్లిక్ హియ రింగ్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిన చేపట్టాం. జులైలో ఈసీ క్లియరెన్స్ తెచ్చామని ఫలితంగా రెండో యూనిట్ ఆయిల్ సింక్రనైజుషన్ పనులు పూర్తయ్యాయన్నారు. మేము అధి కారంలోకి వచ్చాక జరుగుతున్న పనులను నిరంతరం పర్య వేక్షిస్తున్నామన్నారు. వచ్చే మార్చి 31 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. మొత్తం 5 యూనిట్లలో 3 యూనిట్ల ద్వారా 2400 మెగావాట్లను ఈ ఏడాది చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రాజెక్ట్ పూర్తయ్యాక ఖర్చు మొత్తం లెక్కకట్టి యూనిట్ ధర ఎంత అవుతుంది అనేది ఈఆర్సీ నిర్ణయిస్తుందని మా లెక్కల ప్రకారం ఈ ప్రా జెక్ట్ పూర్తయ్యేసరికి యూనిట్ ధర 6.35 రూపాయలుగా ఉంటుందన్న ఆలోచనతో ముందకు వెళ్తున్నట్లు తెలిపారు.

## స్కూల్ బస్‌కు తప్పిన పెను ప్రమాదం

### ట్రాక్టర్ సహాయంతో బయటపడిన స్కూల్ బస్


### ఈ గుంతల రోడ్డుకి పరిష్కారం లేదా ?




చింతలపాలెం మేజర్ న్యూస్ : చింతలపాలెం మేళ్లచెరువు రోడ్‌లో బుధవారం స్కూల్ బస్సుకు పెను ప్రమాదమే తప్పింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే అండర్ బ్రిడ్జి పక్కన ఉన్న మట్టి రోడ్డు బురద మయం కావడంతో మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు బురదలో ఇరుక్కొని అదుపుతప్పి పంట పొలంలోకి జారిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి పిల్లలను స్కూల్ బస్సు నుంచి దింపడంతో పెను ప్రమాదమే తప్పింది. అనంతరం అటుగా వెళ్తున్న రైతులు ట్రాక్టర్ సహాయంతో స్కూల్ బస్సుకు తాడు కట్టి బయటకు లాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చింతలపాలం మండల నుండి రజోఉ విద్యా ర్థులు, ఉద్యోగులు, ప్రజలు తమ పనుల మీద నియోజకవర్గ కేంద్రానికైనా పట్టణాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి, మేళ్లచెరువు, చింతలపాలెం, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణం నత్త నడకన సాగుతుంది. దీంతో రైల్వే బ్రిడ్జి పక్కన ఏర్పాటు చేసిన మట్టిరోడ్డులో వాహనదారులు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ రోడ్డులో వర్షాకాలం వస్తే ప్రయాణికులు ఇబ్బందులు వర్ణనాతీతం, నడుములోతు పైనే గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాయకులు మారినా, అధికారులు మారినా తమ కష్టాలు మాత్రం తీరడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని, రైల్వే ట్రాక్ పక్కన రోడ్డుకు శాశ్వతమైన పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కృష్ణానది పరివాహక ప్రాంతంలో తగ్గిన వర్షాలు

### సాగర్ గేట్లు మూసివేత



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ : కృష్ణానది పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో బుధవారం ఉదయం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ జలాశయంలో గణనీయంగా వరద నీరు తగ్గడంతో సాగర్ ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్ గేట్లను తాత్కాలికంగా మూసివేశారు. గత నెల రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 590 అడుగుల ఎత్తు నుండి పాలనురగలాంటి జలధార స్పిల్‌వే పైభాగంలో పడి తెల్లటి జలధారలు ఉవ్వెత్తున్న ఎగిసిపడే దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో వచ్చి సందర్శించారు. బుధవారం నాడు సాగర్ డ్యాం గేట్లు మూసివేయడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పూర్తిగా నిశబ్దంగా మారిపోయింది. గత నె ల రోజులుగా నాగార్జునసాగర్‌లో ఎక్కడ చూసినా జల ప్రవాహం వద్ద జన ప్రభంజనం భారీ సంఖ్యలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పర్యాటకులు సందడి చేశారు. బుధవారం నాడు ఉదయం నుంచి సాగర్ పర్యాటక స్థలాలో నిశ్శబ్దంగా సాగర్ బోసిపోయి, సాగర్ పరిసరాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కాగా నాగార్జునసాగర్ జలాశయం నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 589.10 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయినీటి సామర్థ్యం 312 టిఎంసిలకు గాను ప్రస్తుతం 309.3558 టిఎంసిలుగా నమోదైయింది. ప్రస్తుతం కుడి కాలువ ద్వారా 9104 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 2210 క్యూసెక్కుల నీటిని. ప్రధాన జల విద్యుత్ కేంద్రాల ద్వారా 29,516 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం అవుట్‌ఫ్లో 430 క్యూసెక్కుల కాగా ఇన్‌ఫ్లోగా 43230 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుందని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కాపర్ దొంగల ముఠా అరెస్ట్

### 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

### అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

### 25 లక్షల నగదు, రెండు మహింద్ర క్యాంపర్ వాహనాలు స్వాధీనం

వివరాలు 2లో



# గణనాథులకు ప్రత్యేక పూజలు, అన్నదానాలు



మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ః మండలంలోని అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం బొప్పన రామకోటేశ్వర రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు జరిగిన పూజ కార్యక్రమం అనంతరం బొప్పన రత్నగిరి రావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యనారాయణ చౌదరి, చిమట మదర్, పద్మ, కమిటీ సభ్యులు సుధీర్ బాలు, రవి, లక్ష్మణ్, వీరయ్య, భరత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో అరుంధతి యూత్ అసోసి



యోషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమమును ముఖ్య అతిథులుగా పాల్గోన్న వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,మాజీ భువనగిరి మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గోని అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్బంగా మాటలాడుతు గత 53 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్దలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక సామూహిక కార్యక్రమాలను, గణపతి హోమం,భజన కార్యక్రమాలు, విద్యార్దులకు వివిధ కరాల పోటీలను నిర్వహించడం జరుగుతందని తెల్పారు. ఈ సందర్బంగా అన్నదానం అందించిన దాత బండారు అరుణ రవివర్దన్ దంపతులు, ఈ కార్యక్రమములో యూత్ అధ్యక్షులు గోపి బాబు,కోశాదికారి బర్రె నరేందర్,ప్రదాన కార్యదర్శులు దర్గాయి గణేష్,సలహదారులు కర్మాల సుదర్శన్,తదితరులు పాల్గోన్నారు.

**కోదాడ :** గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని



14వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన అన్నదానాన్ని పిసిసి మెంబర్ చింతకుంట్ల మంగమణి లక్ష్మీనారాయణ రెడ్డిలు ప్రారంభించారు. అంతకు ముందు గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు తెలిపారు. నవరాత్రులను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**మునుగోడు :** మండల కేంద్రములో గ్రంథాలయం ప్రక్కన వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుదవారం 5వ రోజు సందర్భంగా ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మెన్ బొడ్డు నాగరాజు గౌడ్ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి కమిటీ ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు జంపాల మారయ్య, ముత్తయ్య, లింగస్వామి, దోమలపల్లి నర్సింహ, శ్రీను, మునుగోటీ లింగస్వామి, ప్రసాద్, శంకర్ రెడ్డి, అర్చకులు మునగాల శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

**భువనగిరి :** శ్రీ సాయి యూత్ అసోసియోషన్ ఆద్వర్యంలో స్దానిక సాయి బాబ



ఆలయం వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రులలో భాగంగా కీ॥శే॥వాకటి లక్ష్మీ నరసింహ కుటంబ సభ్యుల సహకారంతో అన్నదాన వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమమును ప్రారంబించారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ చైర్మన్ అంజనేయులు,భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు అబోతుల కిరణ్ కుమార్,ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,యూత్ సభ్యులు పాల్గోన్నారు.

**భువనగిరి :** భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని గంజ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన




వినాయక మండపం వద్దకు ఎంఎల్సి తిన్మార్ మల్లన్న పాల్గోన్ని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమమును ప్రారంబించారు.అనంతరం తిన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించారు.

**నల్గొండ అర్బన్ :** నల్గొండ పట్టణంలోని 40వ వార్డు సావర్కర్నగర్లోని



వినాయకుని వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ సభ్యులు డి. నరేందర్ యాదవ్, జి. అనిత, ఏ.శ్రీనివాస్, శివ, డి.సాయితో పాటు మహిళా కాం గ్రెస్ నాయకురాలు డిస్టిక్ జనరల్ సెక్రటరీ దుబ్బ రూప, సీనియర్ నాయకులు సంకు ధనలక్ష్మీ, ఏడి సుజాత ఉపాధ్యాక్షురాలు సురెడ్డి సరస్వతి, నియోజకవర్గం ఇంఛార్జీ సంగం కీర్తి, నాంపల్లి భాగ్య టౌన్ మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



**తుంగతుర్తి :** గణేష్ నవ రాత్రి ఉత్సవములలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని వెలుగుపల్లి రోడ్డులో గల మండపములోని గణనాధుని దర్శించుకుని మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలు కలిగి ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమంలో గుండాల అంజయ్య, పాలకుర్తి వీరయ్య, డాక్టర్ చారి, పోలే పాక రామచంద్రు, గడ్డం శివ, ఆకుల ఉపేందర్, రామాచారి, కోలా వెంకట్రామ నరసయ్య మరియు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నూతనకల్ :** అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని తుంగతుర్తి మార్కెట్





కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ గణేష్ యూత్ చింతల బజార్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి దంపతులు పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని భగవంతుని సన్నిధిలో ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో భగవంతుని కృపకు పాత్రులమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, దేవి రెడ్డి నర్సిరెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, బండపల్లి సాగర్, చంద్రారెడ్డి, శ్రీ గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఊరూరా వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాల నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా



జరుగుతున్నాయి. చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గోవిందు నారయ్య భారతమ్మ, యాదగిరి రాధిక, రఘు స్నేహ, కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, అయ్యప్ప గురు స్వామి గోవిందు యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మాల్ వెంకటే శ్వర్ నగర్ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు. గోడకండ్ల మాల్ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో, మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా కుంభం శ్రీనివాస్ రెడ్డి



చింతపల్లి, మేజర్న్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా కార్యదర్శిగా కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు నియామక పత్రం అందచేసారు. ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం, గజ్జె అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# తేలకంటేగూడెంలో పోషన్ అభియాన్



హాలియా, మేజర్‌న్యూస్ : తేలకంటిగూడెం జిపిలో పోషన్ అభియాన్ కార్యక్రమం సూపర్వైజర్ శ్రీలత అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గర్భిణీలు బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారమైన ఆహారం తీసుకోవడం వాటిపై అవగాహన కల్పించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరినారు. గ్రామస్తులు గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు గ్రామస్తుల అందరితో పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఏఎన్ఎం హైమావతి, ఆశావర్కర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్ సరిత, గోవర్ధన, జయప్రద, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సికిందర్‌నగర్ గ్రామ ప్రజలకు అండగా ఉండాలి

### ఉద్యోగరీత్యా తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండలం సికిందర్‌నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలసి తమ సమస్యను తెలిపారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సికిందర్‌నగర్ గ్రామంలో అధికారులు, గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సికిందర్‌నగర్ ప్రజలకు అన్యాయం జరగకుండా చూస్తానని భూ సమస్యలో ఏ ఒక్కరు తప్పు చేసిన ఉపేక్షించేది లేదని, పలువురు అధికారులను నిలదీశారు. దీని వెనుక ఈ అధికారి ఉన్న, ఏ రాజకీయ నాయకుడు ఉన్న, ఈ సమస్యకు కారకులెవరున్న వారందరూ చట్టరీత్యా శిక్షించబడతారన్నారు. అధికారులు గ్రామస్తులకు సంబంధించిన భూములపై ఆచితూచి వ్యవహరించాలని సూచించారు.త్వరలో రాబోతున్న భూమాతతో కాస్తు కబ్జాకాలంతో రైతుల సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కాపర్ దొంగల ముఠా అరెస్ట్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః గత కొంత కాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ స్టేషన్ నుండి దాని పరిసర ప్రాంత గ్రామాలైన తాళవీరప్పగూడెం సాత్ తండా దుబ్బ తండా గ్రామాలకు చెందిన వ్యక్తులు లోనికి అక్రమంగా ప్రవేశించి అట్టి ప్లాంట్ పరిసర ప్రాంతాలలో అన్లోడ్ చేసినటువంటి స్టోర్ యాడ్ కాపర్ వస్తువులను దొంగలించి అట్టి వాటిని తమ యొక్క క్యాంపర్ వాహనాల ద్వారా మిర్యాలగూడలోని పాత ఇనుము షాపులో అమ్ముతు సొమ్ము చేసుకుంటున్న ముఠాను నల్గొండ ఎస్పీ శతర్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో 2 టౌన్ సిఐ నాగార్జున, మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్సై, మిర్యాలగూడ టౌన్ ఎస్సై వారి సిబ్బంది ఇటు దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని ఇక మీదట ఇలాంటి చర్యలకు పాల్పడకుండా పట్టుబడి చేసి అద్భుతమైన ప్రతిభతో పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీసులకు పట్టుబడతామని భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగింది. దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులు వారి వద్ద నుంచి 25 లక్షల నగదు రెండు మహింద్ర క్యాంపర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులు మేకల శ్రీను వ్యాపారం పాత ఇనుప కొట్టు, పెండెం భాస్కల్ తాళవిరప్పగూడెం, గుగులోతు రఘు వీర్లపాలెం, చిన్నబోయిన నాగయ్య తాళవిరప్పగూడెం గుగులోతు రాముడు వీర్లపాలెం బత్తుల జానకిరాములు మిర్యాలగూడ పాత ఇనుప కొట్టు వ్యాపారం, పగడాల బాలరాజ్ ముదిరాజ్ పాత ఇనుప కొట్టు వ్యాపారం ఈ తొమ్మిది మంది వ్యక్తులు దొంగతనానిరి రాత్రి సమయంలో లోనికి ప్రవేశించి బిహెచ్ఈఎల్ వారి కాపర్ వస్త్రం దొంగలించి ఎవరు లేని నిర్మానుష ప్రాంతంలోకి తీసుకెల్లి ఒక దగ్గర పోగుచేసి అనంతరం అట్టి కాపర్ వస్తువులను లోడ్ చేసుకొని మిర్యాలగూడ పాత ఇనుప కొట్టు వ్యాపారికి అమ్ముతుండగా టు టౌన్ సిఐ నాగార్జున, రూరల్ సీఐ వీరబాబు కలిసి దొంగలను పట్టుకొని ముఠాను అరె స్ట్ చేశారు. 9 మంది ముఠాను విచారించగా గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇటు దొంగతనాలు పాల్పడిన వ్యక్తులను గుర్తించి ప్రజలకు నమ్మకం కలిగించిన టు టౌన్ సిఐ నాగార్జునను, రూరల్ సీఐ వీరబాబును, రూరల్ ఎస్సై, టూటౌన్ ఎస్సై కానిస్టేబుల్, వాళ్ల సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# సిజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.కె.మాధురి

### – మునుగోడు పి.హెచ్.సిలో అందుబాటులో డెంగీ టెస్టులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : సిజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మునుగోడు మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.కె మాధురి ప్రజలను కోరారు. బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు. డెంగీ లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ టెస్టులు చేయించుకోవాలన్నారు. డెంగీ పరిక్షలు చేసే కిట్లు పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతాయన్నారు. దోమల బారిన పడకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇటివల కురిసిన వర్షాలు కారణంగా నీటి కాలుష్యం పెరగడంతో పాటు డ్రైనేజీ నీరు త్రాగునీటి పైపులోకి చేరడంతో వ్యాధులు ప్రబల్లే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం శుభ్రమైన, కాచి వడపోసిన నీటిని తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల మురుగు నీటితో దోమలు వ్యాప్తి చెందుతాయి అని తెలిపారు. తినేముందు సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోని వేడి వేడి అహార పదార్థాలను మాత్రమే తీసుకోవలన్నారు. ఆహార పదార్థాలపై మూతలు సరిగ్గా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పిల్లలకు జ్వరం, జలుబు, దగ్గు వచ్చినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

### మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి అని మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ అన్నారు. బుదవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు శ్యామల మరియ అసుంత పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. శ్యామల, అసుంతలు 40 సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారని, అందరిలో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందడం శుభ పరిణామం అని వారి సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు గేర నర్సింహ, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, పేరిక నరసయ్య, ఉయ్యాల యాదయ్య, కారింగు దత్తేశ్వర్, వెంకటేశ్వర్లు, విలియం రాజు, లక్ష్మీనరసయ్య, లింగమ్మ, అంజిలమ్మ అంజయ్య సావిత్రమ్మలు మాజీ ఎస్ఎంసి చైర్మన్ పూల వెంకటేశం విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా స్నేహబలం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : స్నేహితురాలికి అండగా స్నేహితుల బలం చేకూరింది. భర్త మరణాంతరం ఇబ్బందుల్లోకి వెళ్ళిన కుటుంబాన్ని చిన్ననాటి స్నేహితులే ఆదరించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత, భర్త నరేందర్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. భర్త మరణాంతరంతో భార్య పారిజాత, ఇద్దరు పిల్లలను కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారీ తీరని కష్టాల్లోకి వెళ్ళింది. విషయం తెలిసిన చిన్ననాటి స్నేహితులు స్పందించి అండగా ఉంటామని తెలిపి రూ.10వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా ఉంటామని తెలిపారు. వారికి అండగా నిలిచిన స్నేహితులలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, గోగు ఝాన్సీ రాణీ, రాపోలు హేమలత, కూరేళ్ళ నవనీత లు ఉన్నారు. ఇబ్బందుల్లో ఉన్న తన స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరైనా ముందుకు వేస్తే 6302945122 ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందజేయగలరని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు సన్మానం




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బదిలీపై నూతనంగా వచ్చినటువంటి అధ్యాపక అత్యపకేతర సిబ్బందికి కళాశాల స్టాఫ్ క్లబ్ తరపున సన్మానం చేశారు. నూతనంగా వచ్చినటువంటి తెలుగు అధ్యాపకులు ప్రసూనా దేవి, లైబ్రేరియన్ జానయ్య, రికార్డ్ అసిస్టెంట్ అనురాధ కళాశాలకు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, నూతన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి కళాశాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పున్నారావు, వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహారావు, అశోక్, శ్రీకాంత్, నగేష్, ఉపేందర్, నిర్మల, రాజేశ్వరి, ఉమారాణి, కరుణ, నాగమణి, నరసయ్య, యాదయ్య, వెంకటయ్య, పరమేశ, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య



# కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి 26వ వర్ధంతి




నాగారం, మేజర్‌న్యూస్ ః బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరత్వం చెందిన కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి 26వ వర్ధంతి సందర్భఃగా పసునూరు గ్రామం స్టేజి వద్ద ఉన్న స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందరి డేవిడ్ కుమార్ చేశారు. అనంతరం కామ్రేడ్ సంజీవరెడ్డి చిత్రపటానికి తన కుమారుడు దుబ్బాక కరుణాకర్ పూలమాలవసి నివాళులర్పించారు. అనంతరం డేవిడ్ కుమార్ కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి గత 26 సంవత్సరాల క్రితం అమరుడైనా నేటిని అతని త్యాగాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజల జీవితాలు చదవడానికి ఉద్యమబాట పట్టాడన్నారు. దొరలు, భూస్వాములకు వ్యవతిరేకంగా తుంగ తుర్తి ప్రాంతంలో తన పోరాటాటు కొనసాగించాడన్నారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, తడకమళ్ల సంజవ్, రాజ్‌కుమార్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంనియామతులైన, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశంకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీ రాజ్, వనం చంద్రశేఖర్, ఎండి జమీర్దోన్, సాయి కూమార్ గౌడ్, మెటే రమేష్, బర్ల స్వామి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషివల్లే

# యాదాద్రి మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి మెడికల్ కాలేజి ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడం శుభసందర్భం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిలి ప్రత్యేక కృషి వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతుంది. యాదాద్రి మెడికల్ కాలేజిలో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కాబోతోంది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్‌కి ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది. కాగా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగేతో కలసి పరిశీలించడం జరిగింది.

# చాకలిగిద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జన ఏర్పాట్లు

## ప్రభుత్వ విప్ ఆదేశానుసారం గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్పాట్ల పరిశీలన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ సమీపంలో ఉన్న చాకలిగిద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, సిఐ రమేష్, మన ఆలేరు ముద్దుబిడ్డ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి గణేష్ నిమజ్జనంలో భాగంగా ఎలాంటి అపశృతులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే ప్రాంతంలో లైటింగ్, క్రేన్, సిబ్బంది అందుబాటులో ఉండి ఎక్కువగా వినాయకులు నిమజ్జనం అయ్యే 15, 16, 17 తేదీలలో తప్పనిసరిగా క్రేన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ యువ నాయకుడు బిట్టు హరీష్, ముగ్గురు ఏఎస్‌ఐలు, మున్సిపల్ ఎస్‌ఐ కిరణ్ బాబు, అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు శూభాకాంక్షలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌కు తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేశ్ గౌడ్ హైద్రాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం ఇచ్చి శూభాకాంక్షలు తెల్పారు.



**రామన్నపేట :** తెలంగాణటిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ప్రజల కోసం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ఆయన అన్నారు. టిపిసిసి అధ్యక్షులుగా బోమ్మ మహేష్ గౌడ్‌ను నియమించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సిరిగిరెడ్డి మాల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రేషన్‌కార్డులేని వారి వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చల్లూరు గ్రామంలో పంట వివరాల నమోదు కార్యక్రమాన్ని కూడా ఆయన పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట రాజాపేట మండల వ్యవసాయ అధికారిని అపర్ణ, ఏఈవోలు అంజయ్య, ప్రణీత,కవిత, వినీత, రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలి

## మండరి డేవిడ్ కుమార్




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : అకాల వర్షాల మూలంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల, చనిపోయిన పశువులకి 75 వేలు, గొర్రె, మేకలకి పదివేలు, నష్టపరిహారం చెల్లించాలి. ఇండ్లు కూలి పోయిన వారికీ కొత్త ఇండ్లు కట్టించి, నష్ట పోయిఎ వారిందరిని ప్రభుత్వం ఆదుకోవాలని తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్య దర్శి మండరి డేవిడ్ కుమార్ అన్నారు. అనంతరం వారు అకాల వర్షాల మూలంగా రావులపల్లి, వెలుగుపల్లి, కేశవాపురం, సంగంలలో వరద ప్రభావం వల్ల పత్తి, వరి పంట పొలాలు మునిగి పోవడం వల్ల రైతాంగం నష్టపోయిందని అన్నారు. అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకెఎమ్‌ఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమళ్ల సంజవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దశరథ మృతి పట్ల నివాళులర్పించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బండ రామారావు గ్రామంలో ఇటీవల మరణించిన మూర గుండ్ల దశరథ యొక్క చిత్రపటానికి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాళులర్పించినారు. తదనంతరం కుటుంబీకులను పరామర్శించి5000 రూపాయల ఆర్థిక సహాయం చేసినారు. కార్యక్రమంలో అతని వెంట మడ్డి కృష్ణ మూర్తి, ఆకారం ఎల్లయ్య, ఆకారపు ముత్తిలింగం, నాయకులు పాల్గొన్నారు.

## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# టై, బెల్ట్, ఫ్యాడ్ల పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లను, కీర్తిశేషులు వనం భద్రమ్మ కుమారుడు వనం లింగయ్య టై బెల్టులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడపడంలో గ్రామ ప్రజలు ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంటు క్రాంతి కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోళ్ల శోభ, సిబ్బంది నాగేశ్వరరావు, సురేందర్, సరిత, కమిటీ సభ్యులు మమత, కవిత, శ్రావణి, సమ్మక్క, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలి

- బస్సు ఆపకుండా డ్రైవర్ల ఇష్టారాజ్యం

- అట్టి డ్రైవర్లపై విచారణ జరుపుతాం అన్న డిఎం

- దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు




దేవరకొండ డివిజన్, మేజర్న్యూస్ : ప్రయాణికులు బస్టాప్లలో చెయ్యి ఎత్తిన బస్సు ఆపని డ్రైవర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. బుధవారం దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సాగర్ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులు చేతులు ఎత్తిన బస్సు ఆపకుండా రావడంతో డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. డిపో మేనేజర్ వెంటనే ఏడి సి నారాయణకు విచారణ జరపాలని ఆదేశించినప్పటికీ వారు బస్సు డ్రైవర్ కండక్టర్ డ్యూటీ దిగాక పూర్తి విచారణ చేస్తామని చేతులు దులుపుకున్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థలో ఆర్టీసీ డ్రైవర్ల ఇష్ట రాజ్యంగా విహరించడంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రాక తప్పట్లేదు అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం కల్పించడంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఆశిస్తున్నప్పటికీ దీనికి భిన్నంగా చెడ్డ పేరుకే ఆర్టీసీ డ్రైవర్లు సహకరిస్తున్నట్టుగా కనిపిస్తా ఉంది. ఆర్టీసీ సంస్థకు పురుషులుటికెట్ తీసుకున్న, మహిళలు టికెట్టుకు డబ్బులు ఇవ్వకపోయినా ఆర్టీసీ సంస్థ ఉచిత ప్రయానానికి టికెట్ ఇస్తుంది అంటే ఆ టికెట్ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లే. అలాంటప్పుడు ఆర్టీసీ సమస్యకు లాభమే తప్ప,నష్టమేమీ లేదు. ఇలాంటి సందర్భంలో ఆర్టీసీ డ్రైవర్లు మహిళలను ఏదో ఉచితంగా ఎక్కించుకుంటున్నట్లుగా చెయ్యెత్తిన బస్సు ఆపకుండా వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. బస్సు ఆపకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన దేవరకొండ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సత్తయ్య, కండక్టర్ శ్రీనివాసును మందలించామని పూర్తి విచారణ అనంతరం మేనేజర్కి నివేదిక ఇస్తామని ఏడిసి నారాయణ తెలిపారు. కానీ ఇలాంటి ఆర్టీసీ డ్రైవర్లు తెలంగాణ ఆర్టీసీ సంస్థలో ఉన్న మూలంగానే ఈ ప్రభుత్వానికి ఇన్ని సబ్సిడీలు ఇస్తున్న చెడ్డ పేరు తెస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తూ ఉచిత ప్రయాణ టికెట్ చార్జీలు చెల్లిస్తూ ఇంత ప్రధాన్యత కల్పిస్తున్నా ఆర్టీసీ సంస్థ వారు ఏదో ఉచితంగా తీసుకుపోతున్నట్లుగా వారి ఈష్ట రాజ్యాంగ వ్యవహరించడం సరైన విధానం కాదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సరైన విధంగా వ్యవహరించాలని, ప్రయాణికుల సౌకర్యాలకు ఆటంకాలు కలగకుండా చూడాలని దీని బాధ్యత ఆర్టీసీ డిపో మేనేజర్ ల్లదేనని, డ్రైవర్లపై చర్య తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

నూతనకల్, మేజర్న్యూస్ : మండల పరిధిలోని టీక్యా తండలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి జ్వరం సర్వే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, ఎంఎల్హెచ్పి మనీషా, హెల్త్ అసిస్టెంట్ మొరిగాల ఆనంద్ గౌడ్, వెంకన్న, నగేష్, ఝాన్సీ, ఏఎన్ఎం శాంత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం నిర్వహిస్తున్న పూజారులు



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# ఓల్డ్ సిటీలో వినాయకున్ని సందర్శించిన ఈటెల రాజేందర్



నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ సిటీలో నం.1 గణేష్ మండపాన్ని దర్శించుకొని అక్కడ నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సాంబయ్య, నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమీషన్ సభ్యురాలుగా బాలలక్ష్మి నియామకం పట్ల హర్షం



శాలిగౌరారం, మేజర్న్యూస్ : బీసీ కమీషన్ సభ్యురాలుగా గౌడ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రంగు రంగు బాలలక్ష్మిని నియమించడం పట్ల గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రంగు ముత్యంరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి తెలంగాణ ఉద్యమంలో చురకైన పాత్ర పోషించారు. గత ఎన్నికల్లో పిసిసిఎల్డిఎంఆర్సి కోర్డినేటర్గా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఒక తాటిపైకి తెచ్చి పార్టీ విజయానికి కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆమె చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం బీసీ కమీషన్ మెంబర్గా నియమించడం సంతోషించదగిన విషయం అన్నారు. ఆమె ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# చరిత్రలో ఎర్ర జెండా పోరాటం ఎప్పటికి నిలిచి ఉంటుంది

గన్నా చంద్రశేఖర్

ఘనంగా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం



చింతలపాలెం, మేజర్న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలను భారత కమ్యూనిస్ట్ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చింతలపాలెం మల్లారెడ్డి గూడెం గ్రామంలో నాడు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ఎనిమిది మంది అమరులైనటువంటి వారిని స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి వార్షికోత్సవర జాతరను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సృజన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మిలటరీ తూటాలకు ఎదురొడ్డి పోరాడిన గ్రామం ఈ మల్లారెడ్డి గూడెం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉస్తెల సత్యనారాయణ, రాములు, సూర్యనారాయణ, శ్రీనివాస్, మల్లీశ్వరీ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురండి

– పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్న్యూస్ః"మన వార్డుకు-మన చైర్మన్"అనే కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని 9వ వార్డులో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలసి ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో మమోకమై ,వార్డులో ఉన్న సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు.అర్ధిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెల్పారు.ఒకవేళ ఆర్ధిక పరమైన సమస్యలు ఉంటే వాటికి తగు అనుమతులు తీసుకుని పరిష్కరంచడం జరుగుతుందని తెల్పారు. ప్రజలతో మాటలాడుతు చిన్న చిన్న సమస్యలను పరిష్కరంచక పోవడంతో అవి పెద్దవి తయారు అవుతున్నాయని తెల్పారు.వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెల్పారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, అధికారులు, నాయకులు, పిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మహంకాళీగూడెం పుష్కరఘాట్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

పాలకవీడు మేజర్ న్యూస్ః పాలకవీడు మండలంలోని మహంకాళీగూడెంలో గల పుష్కరఘాట్ వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా పాలకవీడు తహసిల్దార్ కమలాకర్,పోలీస్ సిబ్బంది పుష్కరఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఆర్ఐ సైదా, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీని భగ్నం చేసిన పోలీసులు

- గెస్ట్ హౌస్‌లో పార్టీ ఏర్పాటు చేసిన టెకీ
- టెకీలతో పాటు సినీ రంగానికి చెందిన వారు
- పోలీసుల అదుపులో 18 మంది యువతీ యువకులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీని ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. వారి నుంచి గంజాయి ప్యాకేట్స్, ఈ సిగరేట్, మద్యం స్వాధీనం చేసుకున్నారు. రేవ్ పార్టీ దగ్గర దొరికిన వారిని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు గచ్చిబౌలి పోలీసులు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. టీఎన్జీఓ కాలనీలో ఓ అపార్ట్మెంట్ లో పుట్టినరోజు పార్టీలో ఎస్ఓటీ పోలీసులు గంజాయి పట్టుకున్నారు అని తెలిపారు. మొత్తం 18 మంది ఉన్నారు.. అందులో 12 మంది యువకులు, ఆరుగురు అమ్మాయిలు ఉన్నారని చెప్పారు. ఇందులో స్టూడెంట్స్ ఎవరూ లేరు.. అంతా మ్యుచువల్ ఫ్రెండ్స్.. మద్యంతో పాటు గంజాయి సేవిస్తూ బర్త్ డే వేడుకలు చేసుకుందాం అనుకున్నారు.. ఇక్కడ 40 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. ఇక, 18 మందిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు తమకు అప్పగించారని సీఐ ఆంజనేయులు తెలిపారు. డ్రగ్ డిటెక్షన్ టెస్ట్ చేయగా.. ప్రదీప్, చరణ్, వరుణ్ అనే ముగ్గురు యువకులకు పాజిటివ్ వచ్చింది.. వరుణ్ అనే యువకుడు గంజాయి కొనుగోలు చేశాడు.. సాయి ఆదిత్య అనే యువకుడిది బర్త్ డే.. అమ్మాయిల్లో ఇద్దరు జూనియర్ ఆర్టిస్టులం అని చెప్తున్నారు.. యువకుల్లో ఇద్దరు రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగులు.. మిగతా వాళ్ళు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు అని గచ్చిబౌలి సీఐ ఆంజనేయులు వెల్లడించారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఫలక్‌నుమా మెట్రో రైల్ భూ సేకరణ సర్వే పనులు

## భూ యాజమానులతో రెండు సార్లు సమావేశం అయిన హైదరాబాద్ మెట్రో ఎయిర్‌పోర్ట్ భూ సేకరణ అధికారులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ ప్రజలకుకూడా మెట్రో రైలు సౌలభ్యంను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గత కొన్ని నెలల క్రితం చాంద్రాయణ్‌గుట్ట ప్రాంతంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విషయం నగరవాసులకు తెలిసిందే. అయితే ఈ మెట్రో రైలు మార్గం నిర్మాణంకోసం ప్రత్యేకంగా భూ యాజమానులనుంచి తగిన స్థలాన్ని సేకరించాల్సి ఉండడంతో, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ తరపున భూ సేకరణ తరపున డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ తహసిల్దార్లు మహ్మద్ మన్సూర్ అలీ, సయ్యద్ అబ్దుల్ ఇర్షాద్,సీనియర్ అసిస్టెంట్ నసీరుద్దీన్‌తోపాటు మెట్రో రైల్ అధికారులుకల్సి దారుషిఫా చౌరస్తానుంచి వయా మీరాలం మండీ,హరిబౌళి,చంద్రాయణ్‌గుట్టవరకుగల ప్రధాన రోడ్డు మార్గంలోగల ఇళ్ళ యాజమానులకు,దుకాణాల యాజమానులకు ఆగస్టు నెలనుంచి ప్రత్యేకంగా నోటీసులను అందజేశారు. మొత్తం 400 మంది భూ యాజమానులకు తగిన నోటీసులు అందజేసినట్లు తెలిసింది. అయితే మెట్రో రైలు మార్గం నిర్మాణంలో స్థలాలను కోల్పోతున్న భూ యాజమానులతో ఆగస్టు నెలలో ఒకసారి,సెప్టెంబర్ నెలలో మరోసారి మెట్రో రైలు అధికారులు ప్రత్యేకంగా స్థలాలకు నష్ట పరిహారం ఏంతమేరకు చెల్లించే విషయంపై ప్రత్యేకంగా "నోగోషియేషన్ కమిటీ మీటింగ్"ను ఏర్పాటుచేసి,భూ యాజమానులనుంచి తగిన అభిప్రాయాలను సేకరిస్తున్నారు. మొత్తానికి మెట్రో రైలు నిర్మాణం భూ సేకరణ ప్రక్రియ పనులు 50శాతం మేరకు పూర్తి అయినట్లు తెలిసింది. ప్రధాన రోడ్డు మార్గంలోనున్న ఇళ్ళు,దుకాణాల యాజమానులకు రోడ్డు వెడల్పులో ఉన్న కొంత మేరకు స్థలం పోతే,తమ జీవనోపాధి ఏట్లా అంటూ సంబంధిత అధికారులను భూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. భూ నిర్వాసితలకు మెట్రో రైలు అధికారులు అందజేసే, నష్ట పరిహారం అధికంగా ఇస్తేనే, తాము మెట్రో రైలు నిర్మాణానికి స్థలాలు ఇస్తామని, ఆలా కాకుండా నామమాత్రంగా నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటే తాముమాత్రం వ్యతిరేకిస్తామంటున్నారు. అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,మెట్రో రైలు ఉన్నతాధికారులు సమన్వయంగా వ్యవహారించి, భూ నిర్వాసితులకు ఏలాంటి నష్టం వాటిల్లకుండా సమన్యాయం చేయవల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,మెట్రో రైలు అధికారులు ఏలా స్పందిస్తారో కొంతమేరకు వేచిచూడవల్సిందే.!

# గణేష్ శోభయాత్రలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగవద్దు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం జరిగే ప్రదేశాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం అడిషనల్, జోనల్ కమిషనర్లు, ఇతర విభాగాల అధికారులతో కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనం ఉన్న నేపథ్యంలో శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో రోడ్డుపై పడిన చెత్త ,ఇతర వ్యర్థాలు వెను వెంటనే తొలగించేందుకు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే అదనంగా శానిటేషన్ కార్మికులను ఏర్పాటు చేసి రోడ్లు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డార్క్ స్పాట్స్ లేకుండా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం పురస్కరించుకొని శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై పాట్ హోల్స్ పూడ్చాలని ఆదేశించారు. అంతే కాకుండా ట్రీ ప్రూనింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు.మండపం నుండి నిమజ్జనం శోభాయాత్ర మార్గంలో చెట్లు, విద్యుత్ వ్రేలాడే వైర్లు, డార్క్ ప్లేస్, పాట్ హోల్స్ గుర్తించి వెను వెంటనే తగు చర్యలు చేపట్టాలని, స్థానిక అధికారులతో కమిటీ వేసుకొని చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. తీసుకున్న చర్యలపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. విద్యుత్, యు.బి.డి, ఏ ఈ లు, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్లకు ఆదేశించారు.



కాప్రా,మేజర్ న్యూస్..వినాయక ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ శివాలయం,తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం నిర్వహాకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీల సంఘాల ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేందర్ బాబు,నాయకులు జంపాల్ రెడ్డి,పూస రమేష్,మహేష్,అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు..

# సి.యం. సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సి.యం. సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ గణేష్ మండపంలో ఘనంగా పూజా కార్యక్రమం. ఈ కార్యక్రమంలో కన్నా, సురేందర్, ప్రశాంత్, ఎయిర్ పోర్ట్ శ్రీను అన్న, ప్రసాద్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులోని కేరళ వాసులకు ఓనమ్ కిట్లు పంపిణీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఓణం దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ. ఇది మలయాళీ కాలగణనములో మొదటి నెల అయిన చింగంలో (ఆగష్టుసెప్టెంబర్) వస్తుంది. ఈ పండుగ మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి రావటాన్ని సూచిస్తుంది. శ్రవణా నక్షత్రమును మలయాళమున తిరువోణము అంటారు. సింహ మాసంలో వచ్చే శ్రవణా నక్షత్రయుక్త దినమును ఓణం లేక తిరువోణం పేరిట జరుపుకొందురు. ఈ పండుగ పది రోజుల పాటు కొనసాగుతుంది. ఇది కేరళ యొక్క ఆచారములు, సంప్రదాయములు వంటి వంటి అనేక అంశములతో ముడిపడి ఉంది. ఈ సందర్భంగా బాలానగర్ ప్రాంతంలో లోకా కేరళ సభ సభ్యులు కన్నత్ సురేంద్రన్ నాయర్ మరియు బీసీఆర్ నాయర్లు ఓనమ్ కిట్లు పంపిణీ చేశారు

# మీ షో ఈ – కామర్స్ పండుగ సూచి విడుదల

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారతదేశవు ఏకైక నిజమైన ఈ–కామర్స్ మార్కెట్ప్లేస్ అయిన మీషో ఈ రోజు తన ఈ–కామర్స్ పండుగ సూచన 2024ని విడుదల చేసింది. పండుగ సీజన్కు ముందు, ఈ సూచన విక్రేత సంసిద్ధత యొక్క వివరణాత్మక విశ్లేషణ మరియు రాబోయే పండుగ సీజన్లో వినియోగదారులు ఎలా షాపింగ్ చేయాలనే దాని గురించి అంతర్దృష్టులను అందిస్తుంది. సమగ్ర నివేదిక ఆన్లైన్ పండుగ షాపర్ల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను మరియు ఈ పండుగ సీజన్లో తమ అవకాశాలను విస్తరించడానికి ఇ–కామర్స్ విక్రేతలు అనుసరించిన వ్యూహాలను పరిశీలిస్తుందన్నారు. మీషో బిజినెస్ జనరల్ మేనేజర్ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ, మేము పండుగల సీజన్ను సమీపిస్తున్నందున, మీషో యొక్క ఈ–కామర్స్ పండుగ సూచన 2024 వినియోగదారు మరియు విక్రేత డైనమిక్లను మార్చే శక్తివంతమైన ప్రకృతి దృశ్యాన్ని వెల్లడిస్తుంది. మా వినియోగదారులలో ఎక్కువ మంది తమ ఆన్లైన్ వ్యయాన్ని పెంచుకోవాలని చూస్తున్నప్పటికీ, సోషల్ మీడియా షాపింగ్ను ఎలా రూపుదిద్దుకుంటుందనేది ఆకర్షణీయంగా ఉంది–మా వినియోగదారులలో సగం మంది ఇప్పుడు ఉత్పత్తి సిఫార్సుల కోసం ఇన్ఫ్లుయెన్సర్ల వైపు మొగ్గు చూపుతున్నారు, కొనుగోలు నిర్ణయాలను నడపడంలో వారి ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తున్నారు. ఇ–కామర్స్కు ఎక్కువగా కొత్తగా వస్తున్న మా అమ్మకందారులకు, ఆవిష్కరణ చాలా కీలకం. విక్రేతలు కొత్త వర్గాలలోకి ప్రవేశిస్తున్నారు మరియు వినూత్న ఉత్పత్తులను ప్రారంభిస్తున్నారు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లను తీర్చడానికి వారి వ్యూహాత్మక వృద్ధిని ప్రతిబింబిస్తుంది. మీషోలో, ఈ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మరియు భారతదేశం అంతటా మిలియన్ల మంది వినియోగదారులకు పండుగ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము సంతోషిస్తున్నాము.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన రాసమల్ల భిక్షమయ్య ఇటీవల ఆనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుదవారం రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ గ్రామస్థులతో కలిసి అందజేసినారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రాసమళ్ళ పెద్ద వెంకన్న, రాసమళ్ల చిన్న వెంకన్న, పన్నం లింగయ్య, కోట్ల శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి రెడ్డి, బొమ్మాగోని యాదయ్య, బొమ్మగోని రాంచంద్రం, అంజిరెడ్డి, గాదె నర్సింహ, శ్రీను, పున్నమ్ యాదయ్య, రసమళ్ళ అశోక్, బొడ్డుపల్లి కృష్ణయ్య, జిట్టగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### మాజీ జెడ్పిటిసి హరినాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్ అన్నారు. బుధవారం ప్రశాంతపూరి తండా గ్రామ పంచాయతి పరిధిలో ఇస్లావత్ మంజుల/ భర్త రవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను మాజీ జడ్పీటీసీ సభ్యులు జాటావత్ హరినాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బాణావత్. రవి, అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, యువ నాయకులు కేతావత్ కిషన్, రూప్ సింగ్, శ్రీను, నర్సింహా, మల్లేష్, భాస్కర్, సంతోష్, జంగయ్య, పూర్య, విజయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ ప్రచార కేంద్రంలో రాధాష్టమి వేడుకలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో రాధాష్టమి సందర్భంగా ప్రేమకు ప్రతిరూపమైన రాధారాణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హరే కృష్ణ ప్రచార కేంద్రంలో నిర్వహించారు. ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు జరిగినాయి. దేవేందర్ దాస్ స్వామి, డాక్టర్ సురేందర్ దంపతులు, గుండ్లపెల్లి మురళి, పోల అశోక్, సురేష్, ఊరే కృష్ణయ్య, భక్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు భోజన ఏర్పాట్లు చేశారు.



## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నీర్నంల

### గ్రామయువత



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నంల (వేములకొండ) గ్రామానికి చెందిన లైన్మెన్ ఆకుల (దావుల) మల్లయ్య పదవి విరమణ కార్యక్రమానికి నీర్నంల గ్రామ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి యువత సురివి శివకృష్ణ నోముల శివకుమార్ ప్రజా అక్షరం ప్రతినిధి నోముల శంకర్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి మంచి సేవ చేసినందుకు వారికి బొకే ఇచ్చి సాలువాతో సత్కరించినారు.

## బిఆర్‌యస్ నుండి బీజేపీలో ఈటల ఆధ్వర్యంలో చేరిక



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సమీక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరి సభ్యత్వం పొందిన దోనాల నాగార్జున రెడ్డి. నేడు జిల్లా బీజేపీ కార్యాలయంలో సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ 34వ వార్డు ఇంచార్జ్ దోనాల నాగార్జున రెడ్డికి ఈటెల రాజేందర్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామార్శ

నాగారం మేజర్ న్యూస్ః మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల సోమమ్మ(80) బుధవారం మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 రూపాయల ఆర్ధిక సహాయం చేశారు. అదే గ్రామానికి చెందిన అంబటి లక్ష్మమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 రూపాయల ఆర్ధిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, పసుపులేటి వెంకట్ రెడ్డి, శ్రీల కృష్ణమూర్తి, వేణు, నాతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ముష్టిపల్లి జిహెచ్ఎం మునగాల శ్రీనివాసరావుకు సన్మానం



నాంపల్లి, మేజర్‌న్యూస్ః మండలంలోని ముష్టిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావును ఈ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు ఘనంగా సన్మానించారు. సెప్టెంబర్ 5న నల్గొండ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రమంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ గెజిటెడ్ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన నేపథ్యంలో బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్‌టియు నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి సుధాకర్ రెడ్డి, కృపాచారి, వీరయ్య, రాజేశ్వరి, విష్ణు సిఆర్‌పిఈ దయ పాల్గొనగా కార్యక్రమం తెలుగు ఉపాధ్యాయులు దామోదరచారి వ్యవహరించారు.

## యువకుడి దారుణహత్య

### గొంతు కోసిన దుండగులు



నాగరం మేజర్ న్యూస్ః నాగారం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువ వెంట యువకుడిని గొంతుకోసి దారుణంగా హత్యచేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన పనగండ్ల కిరణ్ కుమార్ (27) రోజు మాదిరిగానే ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన పత్తేపురం విజయ్ అతని కుటుంబ సభ్యులు, తన అనుచరులతో కలిసి మంగళవారం రాత్రి పథకం ప్రకారం బైక్‌పై వెళుతున్న అతన్ని అడ్డగించి మారణాయుధాలతో దాడిచేసి అక్కడి నుండి కారులో డి. కొత్తపల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాల్వ వద్దకు తీసుకొచ్చి గొంతుకోసి అతి కి రాతకంగా చంపినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం అటుగా వెల్లిన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్సై ఐలయ్యలు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి క్యూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ సహకారంతో విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని సూర్యాపేట డిఎస్పీ రవికుమార్ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి అన్న వనగండ్ల సాయిబాబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు

నడిగూడెం మేజర్ న్యూస్ వృత్తి పట్ల నిబద్దత అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తింపు పొందుతారని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు కోదాడకు బదిలీపై వెళ్లిన అధ్యాపకుడు ఆర్ పిచ్చి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శాంతయ్య, ఉప్పలయ్య, అన్వేష్, రజియా, చారిలకు ఘనంగా వీడ్కోలు పలికారు అదేవిధంగా కళాశాలకు నూతనంగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్, ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ జానీ పాషా జూనియర్ అసిస్టెంట్ సుజాత నాగరాజు జ్యోతిలక్ష్మిలకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీదర్ కృష్ణ మహేష్ ఈశ్వర్ వెంకటేశ్వరరావు శ్రీనివాస్ ఉపేందర్ శ్రీనివాస రావు, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం శాంతి సమావేశం

### ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రం లోని రైతు వేదికలో గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని రేపు గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంఆర్ఓ, ఎంపీడీవో మునగాల సర్కిల్ సిఐ హాకరు కానున్నట్లు తెలిపారు. కావున మండలం లోని అన్ని గ్రామాల నుండి ప్రతి విగ్రహ కమిటీ నుంచి ఇద్దరు చొప్పున సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# పార్టీ కోసం బీంరెడ్డి కుటుంబం కృషి

## ఎమ్మెల్యే సామేల్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ కోసం బీంరెడ్డి కుటుంబం ఎంతో కృషి చేసిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం మండలంలోని పెర్కకొండారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత బీంరెడ్డి రాంరెడ్డి సతీమణి ఇందిరమ్మ అనారోగ్యంతో కన్నుమూసింది. ఇందిరమ్మ భౌతికకాయంపై ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, నాయకులు గన్నపురెడ్డి భిక్షం రెడ్డి, శానాల యుగేందర్ రెడ్డి, నూక భద్రయ్య, లోకసాని రంగారెడ్డి, మంగదుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఇంటికి

# 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదల వల్ల ఇళ్ళు నీటమునిగిపోయి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయిన విషయాన్ని తన బీఎస్సీ క్లాస్ మెంట్స్ మిత్రులకు శ్రేయోభిలాషులకు తెలియజేయగా వారు స్పందించి కూచిపూడి గ్రామంలో నీట మునిగిన వరద భాధిత కుటుంబాలకు 200 మందికి ఇంటికి 25 కేజిల చొప్పున మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మిత్ర మండలి ఆధ్వర్యంలో శెట్టి సురేష్ నాయుడు చేతుల మీదుగా ఇంటింటికి 25 కేజీల బియ్యాన్ని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మాట్లాడుతూ దయాహృదయులు స్పందించి మా గ్రామానికి అండగా నిలవాలని, ఆపన్న హస్తం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి చంద్రయ్య, శెట్టి వెంకట నారా యణ, శెట్టి రమేష్, ముత్యం సతీష్, శెట్టి వెంకట్, పెరుమాళ్ళ మట్టయ్య, దుద్దెల నాగేంద్ర బాబు, షేక్ ఖరీం, ఆకుల గోపి, మిర్యాల భువన, మాదాసు దేవయ్య, అన్నెపంగు శంసున్, చైతన్య, సాయి, దినేష్, సతీష్ రామారావు, వంశీ, అఖిల్ పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో

# బిజెపి సభ్యత్వ నమోదు



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః బిజెపి సానుభూతిపరులుగా ఉంటూ ఆర్ఎస్ఎస్ వ్యక్తులుగా ఇంతకాలం పరోక్షంగా పని చేసిన నాయకులు బుధవారం ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి సభ్యత్వం నమోదుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. సభ్యత్వం నమోదు చేసుకున్న వారిలో పొనుగోటి చొక్కారావు, పెండ్యాల దామోదర్ రావు, నీదునూరి పరమేష్, అతలూరు రంగారావుతో పాటు సుమారు 50 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది.

## బునాదిగాని కాల్వ పూర్తి చేయకుంటే

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః పాలకులు నిధులు కేటాయించి బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం రాయపాడు,తండా,మగ్దంపల్లి గ్రామాలలో మూసి ప్రక్షాళన చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి జాహంగీర్ పాల్గొని మాట్లాడుతూ బునాదిగాని కాల్వ పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత పోరాట ఫలితంగా ఇచ్చినటువంటి హామీని పాలక ప్రభుత్వాలు గత పద్దెనిమిదేండ్లుగా బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని,హామీలు ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యేలు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైన్నారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నరసింహ,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డిలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాదని,నిధులు కేటాయించి, స్థానిక ఎమ్మెల్యే ఎప్పుకిటి పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన గడువులోపు పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకత్వం మండల కమిటి సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,ఎరుకల బిక్షపతి,బండారు శ్రావణం, జంగయ్య,నాయకులు బండారు శ్రీరాములు, సతీష్,శివగల పాండు, సురేందర్, కిరణ్ కుమార్,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

## - ఎంఎల్‌సి తిన్మార్ మల్లన్న



మోత్కూర్, మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఎల్‌సి తిన్మార్ మల్లన్న అన్నారు. బుదవారం మున్సిపాల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడాలలో పాల్గోన్ని మాటలాడుతు విద్యార్ధులు చదువుతో పాటు క్రీడలలో కూడ రాణించాలని సూచించారు. త్వరలో రాష్ట్ర స్దాయిలో కనివిని ఎరగని రీతిలో సుమారు రూ॥20లక్షలతో అండర్-14,17 స్దాయిలో కబడ్డీ పోటీలను చెపట్టడడం జరుగుతుందని తెల్పారు. ఇటివల వరంగల్‌కు చెందిన దీప్తీ జివాంజి పారా ఒలంపిక్స్ క్రీడలలో కాంస్య పథకంను తీసుకు వచ్చిన విషయంను గుర్తు చేసారు. తానే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగ వరంగల్‌లో 500 గజాల ఇంటి స్దలంతో పాటు కోటి రూపాయల నగదును ప్రకటించడం జరిగినదని తెల్పారు. 9,10వ తరగతి విద్యార్ధులకు పోలీస్ శాఖ,వివిధ ప్రభుత్వ శాఖల పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని తెల్పారు. ఈ మధ్య కాలంలో యువత గంజాయి లాంటి మత్తు పదార్ధలకు బానిసలు అవుతున్నరాని తెల్పారు. ప్రభుత్వ పాఠశాలలు కన్నతల్లిలాంటిది అని అన్నారు అందుకు ప్రభుత్వంతో పాటు విద్యార్ధులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,రాజకీయ నాయకులు కృషి చేయాలని కోరారు. తాను కూడ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించినట్టు తెల్పారు. ఈ సమావేశంలో మున్సిపాల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహరెడ్డి, కాంగ్రేస్ నాయకులు ఆవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, గడ్డం నరసింహ, చాతరాశి అంజయ్య,పాఠశాల ఎచ్‌ఎం టి. గోపాల్ రెడ్డి పాల్గోన్నారు.

# బునాదిగాని కాలువ నిర్మాణ పై పాలకుల నిర్లక్ష్యం వీడాలి

## - చెరుపల్లి సీతారాములు



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః బునాదిగాని కాలువ నిర్మాణ పనులపై నిర్లక్ష్యం వీడాలి, నిధుల మంజూరుకై శాసనసభ్యులు చొరవ చూపాలని,మూసి ప్రాంతంలో గోదావరి జలాలు అందించేందుకు డిపిఆర్ రూపొందించాలని మాజీ సిపిఎం ఎంఎల్‌సి చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేసారు. యాదాద్రిభువనగిరి జిల్లా సిపిఎం పార్టీ గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ ముగింపు సందర్బంగా భువనగిరి పట్టణంలో భారిగా బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ భవనం ముందు ధర్నా కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హజరైన చెరుపల్లి శ్రీతారాములు పాల్గోన్ని మాటలాడుతు భువనగిరి జిల్లాకు ఆదారంగా ఉన్న చిన్న నీటి వనరులపై బునాదిగాని కాలు నిర్మాణంలో గత ప్రభుత్వాలు నిర్లక్షపు కార్యణంగా పనులు ముందుకు సాగడంలేదూ అని అన్నారు. 2006లో ప్రారంబమైన నేటికి పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. బీబీనగరఖ మండలం మక్తానంతారం నుండి వలిగొండ మండలం పహిల్వాన్‌పురం మీదగా అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 58 కిలోమీటర్ల దూరంనకు నేటికి కేవలం 18 సంవత్సరాలు పూర్తి అవుతున్న కేవలం 34 కిలోమీటర్ల దూరం మాత్రమే పనులను పూర్తి చేసారని తెల్పారు. 269 కోట్ల ప్రతిపాదనలుకు గాను కేవలం 34 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగినదని తెల్పారు. అందుకు భువనగిరి,ఆలేరు,తుంగతూర్తి శాసన సభ్యులు ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తీసుకురావాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాటలాడుతు బునాదిగాని కాలు,బీమలింగ క్వాల ద్వార సాగుతున్న మూసి కాలుష్యాన్ని నిర్మూలించడానికి జిల్లాకు అవకాశం ఉన్నదని,షామీర్‌పేట చెనేవు నుండి గోదావరి జలాలను వడపర్తి వత్వా వద్ద ఎడమ కాలు ద్వార బీబీనగర్ చెరువు నింపి,వీటి ద్వా కింద బాగమైన భువనగిరి ,బీబీనగర్ మండలాలకు నీరు అందించవచ్చునని తెల్పారు. భువనగిరి మండలం ఎర్రంబెల్లి ,వలిగొండ మండలం ఏడుమేట్ల బావి వద్ద మధ్యలో బునాది కాలుపై భాగంలో నుండి పోతున్న కాళేశ్వరం కాలువకు తూమును ఏర్పాటు చేయడం వలన పహిల్వాన్‌పురం ,బునాదిగాని చెరువును నింపడం ద్వార అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నదని తెల్పారు. దీనికి ప్రభుత్వం వెంటనే డిపిఆర్ ప్రాజెక్ట్ రిపోర్టును రూపొందించాలని డిమాండ్ చేసారు. ప్రస్తుతం రెండు నెలల సమయంను ఇస్తున్నామని,పరిష్కరించకపోతే తాము తమ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతందని తెల్పారు.

# పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి

## సీడీపీవో లావణ్య కుమారి

మునుగోడు, మేజర్‌న్యూస్ : పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి అని సీడీపీవో లావణ్య కుమారి అన్నారు. బుదవారం మండలంలోని వెల్మకన్నె-1, 2 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసంలో బాగంగా పోషకాహారం గురించి గర్భిణిలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీశారబాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ లుచ్, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్వైజర్ శివేష ఐసీపీస్ రాము, స్కూలు ప్రధానోపాధ్యాయులు, టీచర లింగయ్య, పరమేషం, సునా, నర్సింహ్మా జబున్నిసా బేగం, వాచేస్పతా చారి, అంగన్వాడీ టీచర్స్ బి.వనజ, పి.సంతోష పాల్గొన్నారు.

